# మీ ప్రాంత బిడ్డను..ఆశీర్వదించండి..

- అభివృద్ధి పనులు చేయడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తా..
- అక్కున చేర్చుకోండి.. మరింత అభివృద్ధి చేస్తా..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



తాండూర్ : కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

తాండూర్, నవంబర్ 15 : నిత్యం మీ మధ్యలో ఉండి.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న తనను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తానని బెల్లంపల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రజలను కోరారు. గెలుపే లక్ష్యంగా.. ఇప్పటికే పల్లెపల్లే చుట్టేసిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుధవారం తాండూర్ మండలంలోని బోయపల్లి, చౌటపల్లి, వేణునగర్, మాదారం త్రీ ఇంక్లైన్, నర్సాపూర్, అబ్బాపూర్, బెజ్జాల గ్రామాలతో పాటు తాండూర్ ఐబీ వ్యాపార సముదాయాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లో ప్రతి వీధికీ వెళ్లి జనంతో మమేకమవుతూ ఆప్యాయంగా పలుకరిస్తూ ప్రజల ఆశీర్వాదం తీసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కేసీఆర్ సారు సీఎంగా బీఆర్ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. 'మీ ప్రాంత బిడ్డను నేను.. ఆదరించి అక్కున చేర్చుకొని గెలిపిస్తే రుణం తీర్చుకుంటా' నంటూ పట్టణ గ్రామాల్లో ప్రతి గుమ్మం తడుతూ అభ్యర్థిస్తున్నారు. బజ్జీలు వేస్తూ.. టీ చేస్తూ చేస్తూ, కూరగాయల, పండ్ల, పాన్ షాప్, పలువురు వ్యాపారులను కలుస్తూ వినూత్న ప్రచారంతో గులాబీ కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్న చిన్నయ్యకు కాలనీల్లో మహిళలు తమ ఇళ్ల ముందు స్వాగత ముగ్గులు వేసి మంగళ హారతులు పట్టి బొట్టుపెట్టి దీవెన అందిస్తున్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుండడంతో గులాబీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం నెలకొన్నది. ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేశారు. 'జై కేసీఆర్.. జై చిన్నయ్య.. జయహో బీఆర్ఎస్' అంటూ గ్రామస్తులు నినాదాలతో హోరెత్తించారు. ఇంటింటికి వెళ్లి తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ అందించిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను అందిస్తూ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చిన సీఎం కేసీఆర్‌ను దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో బెల్లంపల్లి ఎట్లుండె..తెలంగాణ వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి మీ కండ్ల ముందున్నది.. నన్ను గెలిపిస్తే మరింత అద్భుతమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు తనను సొంత ఇంటి మనిషిలా భావించి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో అభివృద్ధి పనులు చేయడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. నియోజకవర్గంతో ఎలాంటి సంబంధం లేని, ప్రజల మధ్యలో ఉండని వ్యక్తి ఎన్నికలు వస్తేనే హైదరాబాద్ నుంచి డబ్బు సంచులతో వచ్చి అక్కడక్కడ నోట్ల కట్టలతో తప్పుడు ప్రచారాలతో మభ్యపెట్టే వారి మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. చెన్నూర్‌లో 4 సార్లు పోటీచేస్తే ఒక సారి గెలిచి మంత్రి ఆయిన ఆయన ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తాను కావాలా, ఎన్నికలు వస్తేనే ప్రజలను



కాసిపేట : సోమగూడెంలో బొట్టు పెట్టి ఓటు వేయాలని కోరుతున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్

మాయమాటలతో మోసం చేసే టూరిస్ట్ లాంటి ఆయన కావాలా ప్రజలు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, సర్పంచులు బీమా సునీత, చీమల శంకర్, గాజుల సుజాత, జంగుబాయి, ఉప సర్పంచులు రౌతు వెంకటేశం, నాయకులు రామగోని మహిధర్ గౌడ్, మాసాడి నారాయణ, రుకుం తిరుపతి, రుకుం ప్రసాద్, ముదాం రఘు, వేల్పుల శంకర్, రాజాబాబుగౌడ్, బోడ సతీశ్, భాస్కర్ గౌడ్, రుకుం సంతోష్, దూగుట శ్రీనివాస్, మామిడాల రాజేశం, గాజుల శ్రీనివాస్, సాలిగామ సంతోష్, తదితరులున్నారు.

**మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లాలి..**

బెల్లంపల్లి, నవంబర్ 15: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టోను కూడా ప్రతి గడపగడపకూ తీసుకెళ్లాలని బెల్లంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య అన్నారు. తాండూర్ మండలానికి చెందిన ఇతర పార్టీలకు చెందిన వంద మంది నాయకులు బుధవారం దుర్గం చిన్నయ్య నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఒక్కొక్కటిగా పరిష్కరించానని, మూడవసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఉంటూ ఎన్నికల సమయంలో సంక్రాంత్రి గంగిరెద్దుల్లా వచ్చే నాయకులను నమ్మకుండా స్థానికంగా ఉండే నాయకులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



తాండూర్ : ఐబీలో హోటల్‌లో బజ్జీలు వేస్తున్న ఎమ్మెల్యే చిన్నయ్య

**బీఆర్ఎస్‌కు గంగపుత్ర సంఘం మద్దతు**

బెల్లంపల్లి, నవంబర్ 15: బీఆర్ఎస్ పార్టీకి బెల్లంపల్లి పట్టణ గంగపుత్ర సంఘం పూర్తిగా మద్దతునిస్తుందని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం బూడిద గడ్డ బస్తీలోని కౌన్సిలర్ గడ్డం అశోక్‌గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యను వారు కలిశారు. ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ మూడవసారి బీఆర్ఎస్‌ను ఆదరిస్తే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు కుల వృత్తిదారులకు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం

చిన్నయ్య గెలవాలని పూజలు చేశారు. ప్రచారంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సాగర్‌గౌడ్, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, మేకల మల్లేశ్, చీర్ల మొండన్న, తిరుపతి, ఇబ్రహీం, శంకర్, మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**సోమగూడెంలో ఇంటింటా ప్రచారం**

కాసిపేట, నవంబర్ 15 : సోమగూడెం భరత్ కాలనీ గ్రామ పంచాయతీలో బుధవారం సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పథకాలను వివరిస్తూ, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చుంచు మల్లమ్మ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైరగోని సిద్ధయ్య, వార్డు సభ్యులు సల్మా, చీమల శైలజ, ఉస్కమల్ల వివేక్, నాయకులు చుంచు లింగయ్య, ఊరగొండ జ్యోతి, వొడ్నాల సత్యనారాయణ, కుక్క రాంచం



నెన్నెల : కోనంపేటలో బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

నాయకులు పాల్గొన్నారు.


**నెన్నెల మండలంలో..**

నెన్నెల,నవంబర్15: నెన్నెల మండలంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. బుధవారం మండలంలోని కోనంపేట, మన్నెగూడెం, లంబాడీ తండాల్లో ఇంటింటా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరిస్తూ అభివృద్ధి చేసిన వారికే ఓటు వేయాలని అడుగుతున్నారు. వాడవాడనా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సీసీ రోడ్లు చూపిస్తూ గతంలో రోడ్లు ఎలా ఉండే ఇప్పుడేలా ఉన్నాయని ఓటర్లకు వివరిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. అందు బాటులో ఉండే దుర్గం చిన్నయ్యను గెలిపించాలని డబ్బులు ఇచ్చే వారిని నమ్మవద్దని కోరుతున్నారు. మన్నెగూడెంలో భీమన్న ఆలయంలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల సర్పంచ్ బాపులు దుర్గం

దర్, మాడ గోపాల్, మునిమడుగుల రాజయ్య, చంద్రగౌడ్, అమరగోని భూమా గౌడ్, కుమ్మరి రాజమల్లు, కాసు శ్రీనివాస్, గోపతి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

వేమనపల్లి, నవంబర్ 15 : మండలంలోని క్యాతనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 30 మంది బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్‌రావు, మండల సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్ పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెండుగూరి చిన్నన్న, బుచ్చుమేర,దుర్గం శంకర్,రాంచందర్, లచ్చయ్య,బాపు, మధునయ్య, లింగయ్య, విలాస్, మోహన్, రాజారాం, వినయ్, లస్మక్క, లక్ష్మి, పార్వతి, సాలక్క, విమల, భారతి, చిన్నక్క తదితరులున్నారు.



బెల్లంపల్లి : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య



వేమనపల్లి : బీఆర్ఎస్‌లో చేరిన వారితో నాయకులు

## బిర్సా ముండా జయంతి



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కాసిపేట, నవంబర్ 15 : కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో బీర్సా ముండా 148వ జయంతిని ఆదివాసీ సేన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజనులపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి బ్రిటీష్ ఇండియన్ ఫారెస్ట్ యాక్ట్‌కు వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని ఏకీకృతం చేసి ఆదివాసీలకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన అధ్యక్షుడు మడావి వెంకటేశ్, గౌరవాధ్యక్షుడు మడావి గంగారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ పెందూర్ శంకర్, ప్రధాన కార్యదర్శి సిడం గణపతి, ఉపాధ్యక్షుడు పెంద్రం ప్రభాకర్, కోశాధికారి ఆత్రం సంజీవ్, పటేల్ మడావి రాము పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

వేమనపల్లి, నవంబర్ 15 : మండలంలోని కేతనపల్లి, నీల్వాయి, దస్నాపూర్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో శ్రీపతి బాపురావు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోని సౌకర్యాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. అనంతరం నీల్వాయి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాఫర్ ఆలీ, కారోబార్ జాడి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగలదాడిలో నలుగురికి గాయలు

నెన్నెల, నవంబర్ 15: మండలంలోని నందుపల్లికి చెందిన నలుగురు వ్యక్తులను తేనెటీగలు దాడి చేయడంతో గాయాల పాలయ్యారు. బుధవారం ఉదయం దుర్గం శ్రీనివాస్, రాజం, మల్లయ్య. నాగయ్య పశువులను తోలుకొని మందకు వెళ్తుండగా గ్రామ సమీపంలో చెట్ల పొదల్లో ఉన్న తేనెటీగల గుంపు ఒక్క సారిగా వారిపై దాడిచేశాయి. దీంతో వారు వాటి నుంచి ప్రాణాలను కాపాడుకోవడానికి పరుగులు తీశారు. తీవ్రగాయాలైన వారిని వెంటనే నెన్నెల లోని ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించినట్లు గ్రామ కార్యదర్శి పద్మనాభం తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలతో సమావేశం

కాసిపేట, నవంబర్ 15 : కాసిపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో ఎంఏ అలీం, తహసీల్దార్ భోజన్న పోలీస్ స్టేషన్‌లో కనీస సౌకర్యాలు, ఓటింగ్ స్లిప్పుల పంపిణీకి సంబంధించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలున్నారు